W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

23-7-2025





## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

02



06

## పాలేరు నియోజకవర్గంలో దంచి కొట్టిన వర్షం

### జలమయమైన వీధులు.. రోడ్లు

ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గంలో మంగళవారం కుండపోత వర్షం కురిసింది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుండగా, మంగళవారం మధ్యాహ్నం తరువాత భారీ వర్షం కురిసింది. నియోజకవర్గంలోని కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో భారీ వర్షం పడింది. దీంతో రోడ్లన్ని జలమయమైయ్యాయి. వీధుల్లో భారీగా వరద నీరు పొంగిపోర్లుతున్నాయి. చాలా గ్రామాల్లో చాలా ఇండ్లలోకి నీళ్ళు వచ్చి చేరాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## ఉప్పొంగిన పుణ్యేపు వాగు

### నిలిచిన రాకపోకలు

భారీ వర్షానికి మంగళవారం పుణ్యేపు ఉప్పొంగి ప్రవహిస్తుంది. చింతల తండా గుండ్ల మడుగు గ్రామాల మధ్య పొంగి ప్రవహిస్తున్న పుణ్యపువాగు దీంతో దీంతో టేకులపల్లి ఆళ్లపల్లి మండలాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు ఇరువైపులా నిలిచిన వాహనాలు ప్రతి సంవత్సరం వర్షాకాలం ఇదే దుస్థితి కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సింది, 100 ఆళ్లపల్లి మండల వాసులకు పరిస్థితి 40 కిలోమీటర్లు టేకులపల్లి మండలంలోని ముత్యాలపాడు రహదారి వెంట ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. అనిశెట్టిపల్లి నుంచి మండల కేంద్రానికి వెళ్ళు ప్రధాన రహదారి, నిత్యం భారీగా వాహనాలు ఈ రహదారి వెంట ప్రయాణిస్తూ ఉంటాయి.




07

# టార్గెట్ ఖమ్మం!

## పదవుల ఆటతో నేతల బుజ్జగింపు

- కాంగ్రెస్‌లో సత్తా సృష్టించేందుకు ఖమ్మం స్కెచ్
- బీఆర్ఎస్ భయంతో పదవుల పంపకాలు
- పదవులకు షరతుల టెన్షన్

"పదవులు ఆశగా మారితే పుంజుకోగలవు.. కానీ అవే అసంతృప్తికి దారి తీస్తే పార్టీనే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. కాంగ్రెస్ ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ఎదుర్కొంటున్న ఇదే పరిస్థితి. ముగ్గురు మంత్రులు ఉన్నా.. స్థానిక సంస్థలలో గెలుపు ఖాయం కాదు. ఆ గెలుపు కోసం నియోజకవర్గ స్థాయిలో ఆశావహులకు పదవుల ప్రలోభాలు చూపుతూ ముందు కెళ్తోంది కాంగ్రెస్.. కానీ అదే మంత్రుల అనుచరులకు మోసం అవుతుందన్న మాటలతో పార్టీలోనే టెన్షన్ పుట్టిస్తోంది. పదవుల పంపకం శాంతి తెస్తుందా? లేక తుఫాను తెస్తుందా? తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత.. కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లాలో ఓ ప్రత్యేక స్థానం ఏర్పడింది. ముగ్గురు మంత్రులు ఉన్న ఏకైక జిల్లా ఇది. ఈ ఆధిక్యం కారణంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖమ్మం మొత్తం ఖాయంగా గెలవాలని ఎత్తుగడలు వేస్తోంది.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి



## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం,మహా:** ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు సీఎస్ కే. రామకృష్ణారావులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మంత్రులు వీడియో సమావేశం ద్వారా సమీక్షిస్తూ కలెక్టర్ లకు పలు సూచనలు జారీ చేశారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జూలై నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. 200 కోట్ల ప్రయాణాలు మహిళలు ఉచితంగా బస్సులలో చేసినందున బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్ డిపోలలో, 341 బస్ స్టేషన్లలో సంబరాలు ప్రత్యేక కార్యక్రమంలో నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పిలుపునిచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, కామేపల్లి, ఇల్లందు, సింగరేణి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఇబ్బంది ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సత్తుపల్లి మండలానికి ముల్కలపల్లి నుంచి ఇసుక తెచ్చుకునేలా సమన్వయంతో పని చేస్తామని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఖమ్మం జిల్లాలో రెసిడెన్షియల్ విద్యా సంస్థలను మండల ప్రత్యేక అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి భోజనం నాణ్యత ను తనిఖీ చేయాలని అన్నారు. ఒక చెక్ లిస్ట్ ప్రకారం అక్కడ అందించే భోజనానికి మార్కులు అందించాలని, ప్రతి వారం ఈ తనిఖీలపై రివ్యూ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితులు బయట ఫుడ్ అనుమతించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**సత్తుపల్లి, జూలై 22: మహా:** జిల్లా ముగ్గురు మంత్రుల సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధిని ప్రతి పేదవాడికి పరిచయం చేస్తూ ప్రజలతో మమేకమైన అభివృద్ధి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు అండగా ఉండాలని పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలలో ఫలితం దక్కని పార్టీ కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే రాగమయి ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గంలోని సిద్ధారం గ్రామ ప్రజలు తెలివైన నిర్ణయం తీసుకున్నారని గ్రామ ప్రజలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గొల్లమూడి మధుబాబు,మట్టా చెన్నారావు, గొల్లమూడి కృష్ణయ్య, కిన్నెర రాంబాబు, కొండా వినయ్, గద్దెల రామకృష్ణ, తడికమళ్ళ ప్రసాద్, గద్దెల బాలకృష్ణ, గొల్లమూడి నరసింహారావు, అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రత్తి పంటలో యాజమాన్య పద్ధతులు



**కూసుమంచి, మహా:** గత 3–4 రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రత్తి పంటకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని అగ్రికల్చర్ మండల అధికారి రామడుగు వాణి సూచించారు. వర్షాలు వస్తున్న నేపథ్యంలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అధిక వర్షాలకు వల్ల ప్రత్తి పంటను కాపాడుటకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల్లో ముఖ్యంగా నీటిని సాధ్యమైనంత త్వరగా తీసివేయాల్నారు. వీలైనంత త్వరగా భూమిలో తేమను తగ్గించడానికి అంతర కృషి చేయాలి . దీని ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు సాధారణ స్థాయికి చేరుకుంటాయి. ప్రత్తి విత్తుకొని 20– 25 రోజులు దశలో ఉన్న పంటకు ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కకు 5 – 7 సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అంతర సేద్యం సాధ్యం కానిచో 20 – 25 రోజుల దశలో ప్రొపక్విజలోఫాప్ 10% 250 మిల్లీలీటర్లు, పైరీ థియోబాక్ సోడియం 250 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారి చేయడం ద్వారా గడ్డి జాతి, వెడల్పాటి కలుపును నివారించవచ్చు.

# టియుడబ్ల్యూజేఐ జేయు జిల్లా మాహసభను జయప్రదం చేయండి

కారేపల్లి ,మహా:ఈనెల 24న వైరా పట్టణంలో జరగనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా నాయకులు తాత శ్రీనివాస్ రావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో మహాసభ సనహక సభ పై ఆయన మాట్లాడుతూ వైరాలో జరిగే జిల్లా మహాసభకు జిల్లా పరిధిలోనే ముగ్గురు మంత్రులతో పాటు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని తెలిపారు. జిల్లా పరిధిలోనే సంఘం బాధ్యులు, మండల స్థాయి జర్నలిస్టులు ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాసరావు కోరారు. మహాసభలలో అనేక జర్నలిస్టు సమస్యలపై పరిష్కారం కోసం తీర్మానాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని, ఈ మహాసభలలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. వైరా నియోజకవర్గ పరిధిలోనే జర్నలిస్టులు సకాలంలో హాజరై విజయంతం చేయాలని కోరారు. ఈ సనహక సమావేశంలో కారేపల్లి మండలానికి చెందిన జర్నలిస్టులు హాజరయ్యారు.



## భారీ వర్షాలకు నేలకొరిగిన చెట్లను తొలగిస్తున్న యువత



**దమ్మపేట ,జూలై 22 మహా :** మండలంలో మంగళవారం కురిసిన భారీ వర్షాలకు ,గాలులకు రహదారులపై వృక్షాలు విరిగి పడ్డాయి. దమ్మపేట పాల్వంచ రహదారి లోని అంకంపాలెం సమీపంలో ఉన్న గండి ముత్యాలమ్మ గుడి వద్ద వృక్షాలు నేలకొరిగాయి. ప్రయాణీకులకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు స్థానికంగా ఉన్న కాంగ్రెస్ యువత ,సోషల్ మీడియా కన్వీనర్ సోయం చరణ్ తన సహచర మిత్రులతో కలిసి చెట్లను తొలగించారు. స్వచ్ఛందంగా చేసిన పనికి పలువురు ప్రయాణీకులు యువతను అభినందించారు.

# యూరియాను సరఫరా చేయాలి



**కారేపల్లి, మహా:** సాగు రైతులకు ప్రభుత్వం అవసరమైన యూరియాను సరఫరా చేయాలని ఖమ్మం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు పుచ్చకాయల శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పంటలు సాగు చేస్తున్న సమయంలో కొందరు దళారులు యూరియా కొరతను సృష్టిస్తున్నారని, వారిపై ప్రభుత్వం వ్యవహరిస్తూ, రైతులకు అవస రమైన మేరకు యూరియాను సరఫరా చేయాలన్నారు. ప్రస్తుతం పంటలకు అవసరమైన యూరియా లేకపో వడంతో రైతులు నష్టపోతున్నారని ఆయన ఈసందర్భంగా వాపోయారు. రైతులు కూడా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశానుసారం పంటలపై ఎరువులను వాడు కోవాలని, ఇష్టానుసారంగా కాంప్లెక్స్ ఎరువులను వాడుకోవద్దని శ్రీనివాసరావు కోరారు.

# విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**ఖమ్మం, మహా:** విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోని, లక్ష్య సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట షెడ్, వండుతున్న మధ్యాహ్న బోజనం, కూరలు, అన్నం, సాంబారు నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని వంట సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని పలు అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.

# పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం, మహా:** పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంగళవారం ఖమ్మం విజయ డైయిరీ యూనిట్ తనిఖీ చేసి,15వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం 1975 లో విజయ డైయిరీ యూనిట్ ప్రారంభమైందని, ప్రస్తుతం ఆ భవనం వెంటనే రెనోవేషన్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విజయ డైరీ యూనిట్ నందు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా బయట నుంచి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, మంచి నీరు కూడా మున్సిపాల్టీ నుంచి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విజయ డైరీ చుట్టుపక్కల కాలనీలోని డ్రైన్లు సంస్థలోకి వస్తున్నాయని, దీని కోసం డ్రైన్ డైవర్షన్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై కార్యాచరణ చేయాలని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో విజయ డైరీ చిల్లింగ్ యూనిట్ల ఆధునీకరణ కోసం కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన రాష్ట్రంలో పాడి ఉత్పత్తులు తగ్గి పోవడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి పాలు తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, యూరియాతో తయారు చేసే కల్తీ పాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ పెరగాలని మంత్రి తెలిపారు. విజయ డైరీ ఆధునీకరణ, ఖర్చు తగ్గించి ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డీఓ నర్సింహరావు, విజయా డెయిరీ డిడి రవికుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్లు , సీసీ రోడ్ల నిర్మాణాలు



**దమ్మపేట ,జూలై 22 మహా:** అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేస్తూ ,ప్రతి పల్లె పల్లెకు రవాణా సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు.మంగళవారం మండలంలో రూ. 8.42 కోట్ల విలువైన బీటీ రోడ్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టారు.గిరిజన గ్రామాల మధ్య సత్సంబంధాలు మెరుగుపరిచే ఈ రోడ్లు ప్రజల రాకపోకలకు చాలా ఉపయోగకరంగా మారనున్నాయి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం వారి అవసరాలను తీర్చడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తూ నియోజకవర్గంలో బీటీ రోడ్లు సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా చేపట్టి పల్లె ప్రజలకు ప్రయాణాలను మెరుగు పరుస్తుందన్నారు .అంతేకాకుండా వ్యవసాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు ఉపయోగపడే విధంగా గ్రావెల్ రోడ్లును అభివృద్ధి చేస్తున్నట్టు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భగవాన్ రెడ్డి ,ఎంపీడీవో రవీంద్రరెడ్డి ,ఎంపీఓ రామారావు ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ సాగర్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ



**నేలకొండపల్లి, జూలై 22 మహా:** ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రిని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు పంపిణీ చేశారు. మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం మంజూరు చేసిన వంట సామాగ్రిలను అందించనున్నట్లు తెలిపారు. మండలం లోని 58 ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. 10 కేజీల గిన్నె. 30 కేజీల గిన్నె, 50 కేజీలు గిన్నె, 15 కేజీల గిన్నె. 1 కేజీ స్టీల్ బేషిన్, 1 కేజీ స్టీల్ కంటైనర్. 1 లీటర్ వాటర్ జగ్గు. 100 గ్రాముల స్పూన్ రైస్, 100 గ్రాముల స్పూన్ సాంబర్ తదితర వంట సామాన్లు ను పంపిణీ చేసినట్లు. తెలిపారు. ఏజెన్సీలు వంట సామాగ్రిని వినియోగించి రుచికరమైన వంటలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతు నరేందర్. తొర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పాముల కలకలం!



**నేలకొండపలి, జూలై 22 మహా:** మండలం లోని బీల్యాతండా అంగన్వాడీ కేంద్రంలో పాములు సంచరిస్తున్నాయి. రోజు మాదిరి గానే మంగళవారం అంగన్వాడీ టీచర్ పార్వతి కేంద్రం తాళాలు తీస్తుండుగా... ఒక్క సారిగా ఓ పాము గదిలోని నుంచి బయటకు వచ్చింది...దీంతో టీచర్ ఉలిక్కిపడి పరుగులు తీసింది. ఆమెతో పాటు చిన్నారులు కూడ ఆమె వెంట పరుగులు తీశారు. అంగన్వాడీ కేంద్రం చుట్టూ చెత్త చెదారం... రాళ్లు, మట్టి కుప్పలు పడేయటంతో పాములకు కేంద్రంగా మారింది. విష సర్పాలు అంగన్వాడీ కేంద్రంలో బుస కొడుతున్నాయి. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వలన కేంద్రంలో పాములు సంచరిస్తున్నాయి. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## దుకాణం వద్ద స్టాక్ బోర్డు ఉండాల్సిందే

**నేలకొండపల్లి, జూలై 22 మహా:** ప్రతీ దుకాణం వద్ద స్టాక్ బోర్డు ను తప్పకుండా ఏర్పాటు చేయాలని కూసుమంచి ఏడీఏ సతీష్ ఆదేశించారు. మండలం లోని వివిధ గ్రామాలలో, సొసైటీలను, ఎరువుల దుకాణాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రిజిష్టర్ నిర్వహాణ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దుకాణం వద్ద ఉన్న స్టాక్ ను రైతులకు తెలియజేసేలా బోర్డులను ఏర్పాటు చేయాల్సిందేనని అన్నారు. డీలర్లు ఎరువుల కృత్రి కొరత సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రిజిష్టర్ నిర్వహాణ ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం



**కామేపల్లి జూలై 22 మహా:** రాష్ట్రంలో జరగబోవు సర్పంచ్ మరియు ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలల్లో సంసిద్ధం గా ఉండి పార్టీ ఎన్నికల దంకాను విజయవంత మోగించాలని పార్లమెంట్ ఇంచార్జి జల్లారపు శ్రీను, మైనారిటి రాష్ట్ర కార్యదర్శి విమల్ జైన్,గిరిజన రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా శ్రీను, అన్నారు మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ మోసపురితమైనా వాగ్దానాలు చెప్పి ప్రజలని మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుటలో కాంగ్రెస్ విఫలమయిందని అన్నారు, గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి అంటేనే భయపడుతున్నారు తెలిపారు,చెప్పిన హామీలు నెరవేరక మాయమాటలతో పదియేడు నెలలు గడిచినా గ్రామపంచాయతీ పాలనలో అభివృద్ధి కుంటూ పడింది విధి లైట్లు లేవు శానిటేషన్ లేదు బ్లీచింగ్ పౌడర్ చల్లడం ఏద్దేవా చేశారు ,ప్రతి గ్రామపంచాయతీ లో ట్రాక్టర్ ఉండి కూడా డిజిల్ కు డబ్బులు లేక ఊళ్లలో ఉన్న చెత్తను కూడా ఎత్తడం లేదు ఈ వర్ష కాలం లో దోమల బెడదా ఎక్కువగా ఉండుట చేత ప్రజలు రోగాల బారిన పడుతున్నారు గుర్తు చేశారు,ఇకనైనా ప్రభుత్వం అలోచించి గ్రామ పంచాయతీ ఎన్నిక లు నిర్వహించాలని కోరారు, ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షుల జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు జరుపల రామారావు పాల్గొన్నారు

## మున్సిపల్ అధికారులు నగరంలో పర్యటన

**ఖమ్మం అర్బన్, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిలాష్ అగస్త్య మేయర్ నీరజ మంగళవారం 30వ , 31వ డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి కాలువలు, రోడ్లు, అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై అధికారులు సమగ్ర నివేదికలు అందించారు. ముఖ్యంగా కాలువల శుభ్రత, రోడ్ల తుడిచే పనులు, అక్రమ కట్టడాల తొలగింపు చర్యలపై వివరాలు అందించారు. కమిషనర్ మరియు మేయర్ వారు అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూస్తారని హామీ ఇచ్చారు. పర్యటనలో డివిజన్ కార్పొరేటర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**ఖమ్మం, మహా:** వైద్య సేవలు ప్రజలకు మరింత సమర్థవంతంగా అందుబాటులో ఉండాలన్న దృష్టితో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతిబాయి కీలక సమీక్ష నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, మాతా–శిశు సంరక్షణ, పాముకాటు–కుక్కకాటు చికిత్స, యూనివర్సల్ ఇమ్యునైజేషన్ వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ప్రభుత్వ రంగ వైద్య వ్యవస్థ పాత్ర కీలకమని, వైద్య సిబ్బంది నిష్కళంక విధేయతతో పనిచేయాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి తావుండకూడదన్న దృక్పథంతో, అధికారులపై తీవ్రంగా స్పందించారులి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతిబాయి నేతృత్వంలో జూలై 22న ఖమ్మంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులతో కలిసి సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధులు, ఇమ్యూనైజేషన్, మాతా శిశు సంరక్షణ సేవలు, పాముకాటు, కుక్కకాటు వంటి ప్రధాన ఆరోగ్య అంశాలపై చర్చ జరిగింది.

### పీహెచ్సీలపై మానిటరింగ్ తప్పనిసరి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్సీలు) ప్రజల ఆరోగ్యానికి ప్రథమ రక్షణ కేంద్రాలుగా మారాలని ఆమె పేర్కొన్నారు. ప్రతి పీహెచ్సీలో డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని, ల్యాబ్ పరీక్షలు, మందులు, వ్యాక్సిన్లు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్సీలపై నిరంతర మానిటరింగ్ అవసరమని స్పష్టం చేశారు.

### సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు

డెంగీ, మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు వంటి వ్యాధులపై ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. లైన్ డిపార్టుమెంట్లతో సమన్వయంతో మలేరియా, డెంగీ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాజిటివ్ కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలని కోరారు.

### ఇమ్యునైజేషన్‌కి 100% కవరేజ్ లక్ష్యం

యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం కింద గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు 100% వ్యాక్సిన్ కవరేజ్ సాధించాలన్నారు. రోగనిరోధక శక్తిని పెంచడంలో వ్యాక్సిన్ల పాత్ర కీలకమని గుర్తు చేశారు. ప్రతి పీహెచ్సీ పరిధిలో గర్భిణులను ట్రాక్ చేసి ఆశా, ఏఎన్ఎం సిబ్బందిని అటాచ్ చేయడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు.

### కుక్కకాటు చికిత్సకు తగిన సన్నద్ధత

రైతులు, ప్రజలు పాముకాటు, కుక్కకాటు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని పీహెచ్సీల్లో వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో వైద్య సాయానికి ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు.

### టి.బి. ముక్త భారత్ అభియాన్

టీబీ కేసులను తొందరగా గుర్తించి తగిన చికిత్స అందించాలన్నారు. ఈ లక్ష్యంతో టీబీ ముక్త భారత్‌కి జిల్లా కూడా కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రసవానంతర సంరక్షణ సేవలు మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# ప్రతి కుటుంబాలకు మంత్రి అండగా ఉంటారు



**నేలకొండపల్లి, జులై 22 మహా:** ప్రతీ కుటుంబం కు రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని నేల కొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున పీఎస్ఆర్ ట్రస్టు నుంచి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం లో పెద్ద కొడుకు గా మంత్రి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబా లకు అండగా నిలుస్తున్నారని అన్నారు. మంత్రి చొరవ తో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ను లబ్దిదారులు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపి లక్ష్యంగా సైనికుల పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, బొడ్డు మల్లయ్య, బచ్చలకూరి నాగరాజు, జక్రిపోతుల అంజలి, ఎడవల్లి నాగరాజు, సైదులు, గరిడేపల్లి రామారావు, వెంకటేశ్వర్లు, షేక్ లాల్ మియా, రవి వీరబాబు కడియాల నరేష్ పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**టేకులపల్లి - మహా :** సుల నగర్ వైద్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు ఈ సందర్భంగా బయటి రోగుల వివరాలు, వారికి అందుతున్న సేవలు,సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడానికి కావలసిన మందుల నిల్వల వివరాలను, ఆస్పత్రిలో కాన్పుల సంఖ్యను తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సీజన్లో వచ్చే వ్యాధులను ఎదుర్కోవడానికి వ్యాధులు రాకుండా ఆ వ్యాధులపై క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్య సిబ్బంది ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు వర్షాకాలం కాబట్టి కాన్పు తేదీ దగ్గర ఉన్న గర్భిణీ లందర్నీ సకాలంలో సురక్షితంగా కాన్పు జరగడానికి లోతట్టు ప్రాంతాల నుండి మైదాన ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు జరుగుతున్న సికెల్ సెల్ అనిమియా పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు అలాగే ఆస్పత్రి ఆవరణలో మరియు ఆరోగ్య ఉప కేంద్రాలలో మునగ, నేరేడు చెట్లను నాటించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి



**ముదిగొండ జూలై 22 మహా:** ముదిగొండ మేజర్ గ్రామపంచాయతీలో ప్రజా సమస్యలు తాండవిస్తున్నాయని వాటిని పరిష్కరించాలని కోరుతూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ సిహెచ్ రామకృష్ణకు మంగళవారం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతపత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామములోని నెలకొన్న సమస్యలను సిపిఐ(ఎం) నేతలు సెక్రెటరీకు వివరించారు. గ్రామంలోని అర్హత ఉన్న నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని,వర్షాకాలం దృష్ట్యా గ్రామంలో వీధులన్నీ అధ్వానంగా ఉన్నాయని వెంటనే బ్లీచింగ్ చల్లించి దోమల మందు పిచికారి చేయించాలని,గ్రామంలో వీధిలైట్లు లేక వీధులన్నీ అంధకారంగా మారాయని వెంటనే వీధిలైట్లు వేయించాలని,ఈసమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని సెక్రెటరీ రామకృష్ణను పార్టీ నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంకెన దామోదర్,సిపిఐ(ఎం) నాయకులు మందరపు వెంకన్న,పద్మావతి,ఇరుకు నాగేశ్వరరావు,మెట్టెల సతీష్,పుచ్చకాయల రమేష్ పలువురు మహిళలు పాల్గొన్నారు.

# బంక్ నిర్మాణ పనులకు నోటీసులు



**దమ్మపేట ,జూలై 22 మహా :** దమ్మపేట గ్రామ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే విదంగా ,నిరంకుశధోరణితో బస్టాండ్ ఆవరణలో పెట్రోలు బంక్ నిర్మాణం చేపడుతున్న సంగతి గ్రామప్రజలకు తెలిసిందే. గ్రామ పంచాయతీ నుండి నిర్మాణ అనుమతులు పొందకుండా నిర్మిస్తున్న పెట్రోలు బంక్ నిర్మాణాలను తక్షణమే నిలిపి వేయించాలని కోరుతూ పట్టణ యువత ఆద్వర్యంలో పంచాయతీ కార్యదర్శి భగవాన్ రెడ్డి కి మంగళవారం వినతిపత్రం అందించారు. గ్రామ పంచాయతీ లో అందించిన ఈ పత్రంలో ప్రజా సోకర్యార్ధం నిర్మాణం చేపట్టిన బస్టాండ్ లో ప్రజల తీర్మానం లేకుండా ,పంచాయతీ అనుమతులు తీసుకోకుండా బంక్ నిర్మాణాలు చేపడుతున్న వారిని అడ్డుకోవాలని కోరడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన పంచాయతీ కార్యదర్శి వెంటనే బంక్ నిర్మాణ పనులు చేస్తున్న వారికి అధికారికంగా నోటీసులు పంపడం జరిగింది. నోటీసులు అందుకున్న కాంట్రాక్టు వర్కర్ మాట్లాడుతూ తనకేమీ తెలీదని ,సత్తుపల్లి డిపో మేనేజర్ నుండి పనులను ఆపమని ఆదేశాలు వస్తేనే ఆపడం జరుగుతుందని నిర్లక్ష్యంగా సమాదానం ఇవ్వడంతో పంచాయతీ సిబ్బంది సత్తుపల్లి లోని డియం ను కలిసేందుకు వెళ్ళారు. అప్పటికే సమాచారం తెలుసుకున్న డియం అందుబాటులో లేకుండా తప్పించుకునే యత్నం చేశారని తెలిసింది. ఉన్నత స్థాయి అధికారులకు ఇట్టి విషయాన్ని చేరవేసి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని ,పంచాయతీ లో నిర్మాణ అనుమతులు తీసుకోకుండా ఎటువంటి భవనాలు లేదా కర్మాగారాలు వంటివి చేపట్టడం చట్టరీత్యా నేరమని ,నిర్మాణ అనుమతులు తీసుకోకుండా చట్టాన్ని అతిక్రమిస్తే అందుకు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కార్యదర్శి తెలిపారు. కార్యక్రమంలో పట్టణ యువత పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది

## కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 22 (మహా):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ స్టాలును వారు తయారు చేసిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించి మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ముందుగా జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహకాల గురించిన ప్రగతి నివేదికలను సభకు వివరించారు. అనంతరం కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. దీనిలో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళల సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పలు మహిళా అభ్యున్నతి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. గత పది సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా



ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు పంపిణీ జరగలేదని, ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల సవరణలు మరియు చేరికలు కూడా చేపట్టారన్నారు. ఈనెల 25 నుంచి 10 వ తారీకు వరకు ప్రతి మండల కేంద్రంలో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తుగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని, తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబాలు అభివృద్ధి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మహిళల శక్తిని గుర్తించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్ మరియు పాల్వంచ మండలాల్లో మొత్తం 2984 మహిళా సంఘాల లో 29,801 సంఘ సభ్యులు ఉండగా, బ్యాంకు లింకేజ్, ద్వారా 157 స్వయం సహాయక సంఘాలకు 18 కోట్ల 27 లక్షలు, వడ్డీ లేని రుణాలు :-2,100 స్వయం సహాయ సంఘాలకు రెండు కోట్ల 36 లక్షలు, లోన్ బీమా, ఈ పథకం ద్వారా 7 కి 5,90, 448 రూపాయలు, ప్రమాద భీమా, ఈ పథకం క్రింద - 01 కి 10 లక్షల రూపాయలు, మహాలక్ష్మి పథకం:- ద్వారా పాల్వంచ మండలంలో ఒక బస్సుకు 69,468 రూపాయల చెక్కులను శాసనసభ్యుని చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, డీఎస్ఓ రుక్మిణి, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, తాసిల్దార్ లు కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి, మహిళా సంఘాలు సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షంకు ఇళ్లలోకి చేరిన నీరు

**నేలకొండపల్లి, జూలై 22 మహా:** వర్షం నీరు కాలనీ ని ముంచేత్తింది... ఇళ్లలో నిత్యవసర సరుకులు...వస్త్రాలు తడిసి ముద్దైయ్యాయి. నీళ్లలోనే జాగారం చేస్తున్నారు....వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం ఎస్సీ కాలనీ మంగళవారం కురిసిన వర్షం జోరుకు ఇళ్లు నీటిలో మునిగిపోయాయి. దంచికొట్టిన వాన వలన గ్రామంలో వర్షపు నీటి వరద కాలనీ ని ముంచేత్తింది. పలువురు ఇళ్లలోకి నీరు చేరి ఇంట్లో ఉన్న బియ్యం తో పాటు నిత్యవసర సరుకులు, వస్త్రాలు, సిమెంట్ బస్తాలు, ధాన్యం బస్తాలు నీటిలో మునిగిపోయాయి. మొత్తం తడిసిపోయాయి. ఇంటి నిండా నీరు చేరటంతో చెరువు ను తలపిస్తున్నాయి. కాలనీ వాసులు వర్షం వలన తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. గ్రామం లోని వరద మొత్తం కాలనీ పై పడటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాలనీ లో ముంపు కు గురికాకుండా ప్రత్యామ్నయం చర్యలు తీసుకోవాలని సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు, బెల్లం శ్రీనివాసరావు లు అధికారులను కోరారు.



# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏవో

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలంలో ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ మంగళవారం తనిఖీలు చేశారు. ఎరువుల స్టాక్, రిజిస్టర్లను తనిఖీలు చేశారు. ఎరువుల స్టాక్ బోర్డును రైతులకు కనిపించే విధంగా ఉంచాలన్నారు. నిల్వ ఉన్న ఎరువులను స్టాక్ బోర్డు లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ స్టాకు బోర్డు కనిపించే విధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఎరువు లైసెన్సులలో ఓ ఫామ్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఎరువుల స్టాకు పివోఎస్ మిషిన్ల కు, స్టాక్ బుక్ లకు సరిపడా ఉండాలని లేకుంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యూరియా సరిపడా ఉందని ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసిన,ఎరువుల కొరత కావాలని ఎవరైనా సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏఓ వెంట ఏఈవోలు మహేష్, నరేష్ తదితరులు ఉన్నారు.



# టేకులపల్లి సిఐగా బత్తుల సత్యనారాయణ

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల నూతన సిఐ గా బత్తుల సత్యనారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలువురు సిఐలను బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు ప్రస్తుత టేకులపల్లి సిఐగా పనిచేస్తున్న తాటిపాముల సురేష్ ఇల్లందు స్టేషన్ కు బదిలీ ఇవ్వడంతో ఇల్లందు సిఐ గా విధులు నిర్వహిస్తున్న బత్తుల సత్యనారాయణ టేకులపల్లి సిఐగా బాధ్యతలు తీసుకోనున్నారు.



# పాఠశాలలకు వంట పాత్రలు పంపిణీ

**కారేపల్లి, మహా:** సింగరేణి మండలంలో మధ్యాహ్నభోజనం వంటలకు వంట పాత్రలు ను ప్రభుత్వం అందజేసింది. వీటిని మంగళవారం ఎంఈవో దుగ్గిరాల జయరాజు అయా పాఠశాలల హెచ్ఎం లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడితూ మండలం లో 74 మధ్యాహ్నం భోజనం వండుతున్న పాఠశాలలకు గాను 49 పాఠశాలలకు వంట పాత్రలు వచ్చియన్నారు. మధ్యాహ్నభోజనం వండే ఏజన్సీలు పాత్రలు సరిగా లేక ఇబ్బందులు పడుతుండటంతో ప్రభుత్వం స్పందించి పాత్రలను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు, ఎంఐఎస్, సిసిఓ, స్ట్రాంగ్ టీచర్లు పాల్గొన్నారు.



# ఎరువులు దుకాణాలను తనిఖీ చేసిన అగ్రికల్చర్ ఏఓ

**కూసుమంచి, జూలై 22, మహా:** కూసుమంచి మండలంలోని కూసుమంచి, పాలేరు, నరసింహులగూడెం చౌటపల్లి, జీళ్ళచెరువు గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీలర్లు ఎరువుల ధరల పట్టిక, నిలువ వివరాలను రైతులకు కనిపించేలాగా ప్రదర్శించాలని, ప్రతిరోజు ప్రారంభ నిల్వను తప్పనిసరిగా ప్రతిరోజు నమోదు చేయాలని సూచించారు. ఎరువుల విక్రయాలు ఈపీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని సూచించారు.

# జూలై 29 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం, మహా:** జూలై 29 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 3వ తరగతిలో ఎరుకుల జనరల్ క్యాటగిరిలో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ మంగళవారం తెలిపారు. 2025-26 సంవత్సరానికి ఖమ్మం జిల్లాకు చెందిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు 3వ తరగతిలో ఎరుకల జనరల్ క్యాటగిరిలో ఒక సీటు కేటాయించడం జరిగిందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జూలై 31న మధ్యాహ్నం 12 గంటలకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అధ్యక్షతన భద్రాచలం ఆఫీసు నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేయు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల్లో లక్ష యాభై వేల రూపాయల లోపు ఉండాలని అన్నారు.

# కళ్యాణలక్ష్మి-రేషన్ కార్డుల పంపిణీ వేడుక

**ఇల్లందు, మహా:** ఇల్లందు నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, రేషన్ కార్డుల పంపిణీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులకు చెక్కులు, రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్ర ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన ఎజెండా. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, "గత పదేళ్లుగా లభించని రేషన్ కార్డులను ప్రజా ప్రభుత్వంగా పండుగలా పంపిణీ చేస్తున్నాం," అన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో దంచి కొట్టిన వర్షం



**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గంలో మంగళవారం కుండపోత వర్షం కురిసింది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుండగా, మంగళవారం మధ్యాహ్నం తరువాత భారీ వర్షం కురిసింది. నియోజకవర్గంలోని కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో భారీ వర్షం పడింది. దీంతో రోడ్లన్ని జలమయమైయ్యాయి. వీధుల్లో భారీగా వరద నీరు పొంగిపొర్లుతున్నాయి. చాలా గ్రామాల్లో చాలా ఇండ్లలోకి నీళ్ళు వచ్చి చేరాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చాలా రోజుల తరువాత వరద చెరువులకు చేరింది. కొత్త నీరు, పాత నీరు చేరింది. చెరువులు, కుంటలు కొత్త నీరుతో కళకలలాడుతున్నాయి. కూసుమంచి మండలంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి పంట పోలాలను వరద ముంచేత్తింది. రోజంతా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి భారీగా వరదలు రావడంతో పంటపొలాలు వరద తాకిడి గురైయ్యాయి. పత్తి చేలల్లో వరద ముంచెత్తింది. భారీగా వరద నీరు దిగువకు ప్రవహించింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి పంట కొంత ఎర్రబారి అవకాశం ఉంది. ఖమ్మం రూరల్ మండలంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సుమారు మూడు గంటల పాటు విరామం లేకుండా వర్షం కురవడంతో రహదారులపై కి వరదనీరు వచ్చింది. ముఖ్యంగా తల్లంపాడు. గ్రామంలోని నేషనల్ హైవే పక్క రోడ్డుపైకి భారీగా వరద నీరు రావడంతో ఖమ్మం నుంచి కూసుమంచి వైపుకు రాకపోకలు చేసే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ముద్దులపల్లి గ్రామంలో ప్రధాన రహదారి ఒక వైపు నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## వర్షపు నీళ్లతో నీట మునిగిన పత్తి చేలు



**ముదిగొండ జూలై 22 మహా:** జాతీయ రహదారిపై పడిన వర్షపు నీళ్లు పత్తి చేలకు చేరి నీట మునిగి కాంట్రాక్టర్ నిర్వాకం,ఇరిగేషన్ అధికారుల తప్పిదం తో,పత్తి చేలకు ప్రాణగండంగా మారిన వైనం మండలపరిధిలో వెంకటాపురంలో మంగళవారం జరిగింది.బాధిత రైతు వివరాల ప్రకారం..... వెంకటాపురం గ్రామానికి చెందిన కందుల భాస్కరరావు ఖరీఫ్ సీజన్లో జాతీయ రహదారి ఆనుకొని ఉన్న ఆరు ఎకరాలు,కౌలుకి తీసుకొని పత్తి పంట సాగు చేశారు.సోమ,మంగళవారాల్లో భారీగా కురిసిన వర్షంతో జాతీయ రహదారి పడిన వర్షపు వరద రోడ్డు ఆనుకొని ఉన్న పత్తి చేలోకే చేరి ఐదు ఎకరాలు నీట మునిగిందని,రైతు లబోదిబోమంటున్నాడు.గ్రామ సమీపాన ఎన్ఎస్పి కాలువ వద్ద నేషనల్ హైవే కాంట్రాక్టర్ నిర్మాణం చేసిన 24వ బ్రిడ్జికు యూటీ ఏర్పాటు చేసి నీళు వెళ్లకుండా మూసివేయడంతో రహదారిపై పడిన వర్షపు నీళ్లన్నీ పత్తి పంటలోకి వస్తున్నాయని రైతు భాస్కరరావు ఆందోళన వ్యక్తం చేశారు.వర్షపు నీళ్లన్నీ పత్తి చేలో చేరటంతో పంట మునిగి దెబ్బతింటుందని రైతు భాస్కరరావు వాపోయారు.

## రామాలయం పేరును వాడుకున్న వారిపై కేసు నమోదు

**మహా భద్రాచలం:** విశాఖపట్నంలో బీచ్ వద్ద ఏర్పాటు చేసిన శ్రీ గరుడ అయోధ్య టెంపుల్ సెట్ నందు ఈ నెల 29 న శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించబడునని, కళ్యాణం భద్రాచలం రామాలయ పండితుల ఆధ్వర్యంలో జరుగుతుందని, కళ్యాణ టికెట్ ధర రు. 2999 గా సోషల్ మీడియాలో ఒక వీడియో హల్చల్ చేసింది. ఈ విషయాన్ని వెంటనే భద్రాద్రి ఆలయం అధికారులు ఖండించారు. అక్కడ జరిగే కళ్యాణానికి, భద్రాచలం రామాలయానికి ఎటువంటి సంబంధం లేదని ఆలయ అధికారులు తెలిపారు. కాగా ఈ విషయంపై రామాలయం ఈ ఓ రమాదేవి పోలీసులకు పిర్యాదు చేశారు. తమ అనుమతి లేకుండా భద్రాద్రి ఆలయం పేరు ఉపయోగించుకుని వసూళ్లకు పాల్పడుతున్నారని ఆ పిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు శ్రీ గరుడ అయోధ్య రామాలయం సెట్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా సోషల్ మీడియా లో ప్రచారం జరిగిన వీడియో కు తమకు సంబంధం లేదని, మాకు తెలియకుండా జరిగిందని, ఆ విధంగా ప్రచారం చేసిన వారిపై మేము కూడా చర్యలు తీసుకుంటామని అయోధ్య రామాలయం సెట్ నిర్వాహకులు పోలీసులకు వివరణ ఇచ్చారు.

## కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకెళ్లాలి

**ముదిగొండ జూలై 22 మహా:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఎంపీటీసీ పంచాయితీని కైవసం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ కోరారు.మండలపరిధిలో ముత్తారం గ్రామంలో మంగళవారం పార్టీ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం పార్టీ నాయకులు నేలవెల్లి ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడారు.స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలన్నారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బంక మల్లయ్య,మండల కార్యదర్శి గడ్డం వెంకట్,మండల నాయకులు మూల శ్రీను, మాజీ ఎంపిటిసి కాలపొంగు శ్రీను,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తాళ్ళ రామారావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు నారపోంగు కిరణ్,మాజీ వార్డ్ మెంబర్ నారపొంగు పుల్లయ్య, నాయకులు తాళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు



**భద్రాద్రి కొత్తగూడెం/మణుగూరు, జూలై 22 (మహా):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఇందులో భాగంగా కాలనీలలోని ఇండ్లల్లో సోదాలు నిర్వహించారు . ఈ సోదాలలో వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేని 4 ఆటోలు, 44 బైకులను సీజ్ చేసి జరిమానాను విధించారు . గంజాయి వంటి ప్రభుత్వ నిషేధిత పదార్థాలను కనుగొనడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం అక్కడి స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

## అభివృద్ధిని మేము అడ్డుకోవడం లేదు



**మధిర, మహా:** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను తాము అడ్డుకోవడం లేదని కేవలం వాటిలో ఉన్న అవకతవకలపై మాత్రమే ప్రశ్నిస్తున్నామని టిఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగే శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరావు లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల వలన ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని నాణ్యత లోపాలతో కూడిన పనులు చేపడుతున్నారని దీనిపై దృష్టి సారించాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి వెల్లడించారని అన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో మధిర మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయలతో వేసిన సీసీ రోడ్లను ధ్వంసం చేస్తున్నారని యదార్థమైన విషయాన్ని పేర్కొన్నట్లు తెలిపారు.-

## 26 27 న సిపిఐ జిల్లా మహాసభలు

టేకులపల్లి మండల సిపిఐ కార్యదర్శి వర్గం సమావేశం అయిత శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామ్ చందర్ మాట్లాడుతూ... ఈనెల 26. 27వ తేదీల్లో అశ్వరావుపేటలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ జరిగే సిపిఐ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చారిత్రాత్మక పోరాటాల ప్రాంతం. ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన అశ్వరావుపేటలో జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని. ఈ సభకు పార్టీ శ్రేణులు. కార్యకర్తలు. ప్రజా సంఘాల బాధ్యులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా మహాసభలో భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన. జిల్లా అభివృద్ధి సాధన. రానున్న ముందు రోజుల్లో కార్యాచరణను నిర్ణయిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు అయిత శ్రీరాములు. ఎజ్జు భాస్కర్. గూగులోత్ శ్రీను. కర్లపూడి సుందర్ పాల్. జి సోనీ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలు వినియోగించుకోవాలి

**ముదిగొండ జూలై 22 మహా:** సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని పిహెచ్సి వైద్యాధికారి అంకం అరుణాదేవి అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతిబాయి ఆదేశాల మేరకు మండలపరిధిలో పండ్రేగుపల్లి తండా,మల్లన్నపాలెం,ధనియాల గూడెం గ్రామాలలో పిహెచ్సి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు.గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇంటి ఆవరణంలో, ఇండ్ల మధ్య,నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.దోమల వ్యాప్తి నివారణకు ఇండ్లల్లోనే తలుపులు,కిటికీలు,మూసి వేసుకొని దోమతెరలు కప్పుకోవాలని ఆమె సూచించారు. సీజనల్గా వచ్చే డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా రోగాల నిర్మూలనకు ప్రజలు ఆరోగ్య నియమాలు పాటించాలన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ముదిగొండ జూలై 22 మహా:** మండల వ్యాప్తంగా రెండు రోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ సునీతాఎలిజబెత్ సూచించారు. ముదిగొండ నుండి యడవల్లి లక్ష్మీపురం వెళ్ళే మార్గం మధ్యలో ఊట వాగును మంగళవారం ఆమె క్షేత్రస్థాయిలో సందర్శించారు.ఈసందర్భంగా వరద ముంపుకు పొలాల నుంచి వచ్చే ఊట వాగు ఆమె పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాలు పెరిగినందున గ్రామాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వాగులు ఉధృతంగా ప్రవహిస్తే రాకపోకలకు అంతరాయం కలుగుతాయని ప్రజానీకం ప్రశాంతంగా ఉండాలని,ప్రజలు ఎవరైనా అత్యవసరం అయితే తప్ప,ప్రయాణాలు చేయవద్దని ఆమె కోరారు.వారి వెంట జూనియర్ అసిస్టెంట్లు అబ్బాస్,మేడి కర్ణ ఉన్నారు.

## ఉప్పొంగిన పుణ్యేపు వాగు

**టేకులపల్లి - మహా :** భారీ వర్షానికి మంగళవారం పుణ్యేపు ఉప్పొంగి ప్రవహిస్తుంది. చింతల తండా గుండ్ల మడుగు గ్రామాల మధ్య పొంగి ప్రవహిస్తున్న పుణ్యపువాగు దీంతో దీంతో టేకులపల్లి ఆళ్లపల్లి మండలాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు ఇరువైపులా నిలిచిన వాహనాలు ప్రతి సంవత్సరం వర్షాకాలం ఇదే దుస్థితి కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సింది, 100 ఆళ్లపల్లి మండల వాసులకు పరిస్థితి 40 కిలోమీటర్లు టేకులపల్లి మండలంలోని ముత్యాలపాడు రహదారి వెంట ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. అనిశెట్టిపల్లి నుంచి మండల కేంద్రానికి వెళ్ళు ప్రధాన రహదారి, నిత్యం భారీగా వాహనాలు ఈ రహదారి వెంట ప్రయాణిస్తూ ఉంటాయి. ప్రతి సంవత్సరం ఈ విధంగా ఉండటం వల్ల వాహనదాపు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చప్టా నుంచి భారీ వరద ప్రవాహం పోవడంతో,50 గ్రామాలపై రాకపోకలు నిలిచాయి. వాహనదారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది ప్రతి సంవత్సరం వాగు ఈవిధంగా ప్రవహిస్తుందని, ప్రయాణికులు అంటున్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఈ నెల 24న వైరాలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా మహాసభ

**ఖమ్మం,మహా:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యుజె–ఐజెయు) జిల్లా మహాసభలు ఈనెల 24న వైరా పట్టణంలో జరుగుతున్నాయని ఈ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత్రికేయులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో కోరారు.ఈ మహాసభకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తోపాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపిలు,ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదిప్,జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్, టియుడబ్ల్యుజె (ఐజెయు ) రాష్ట్ర అధ్యక్షులు వీరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ ఇతర జాతీయ,రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ సభకు వైరాలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు.మంగళవారం వైరాలో శభరి గార్డెన్ లో సభవేధికను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశేట్టి, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ను కలిసి వారిరువురిని విశిష్ట అతిధులుగా ఆహ్వానించడం జరిగిందన్నారు.అదేవిధంగా జిల్లా సమాచార ,పౌరసంబంధాల శాఖ అధికారి ఎండి గౌస్ అలీని కూడా అతిధిగా ఆహ్వానించామన్నారు.గడిచిన ఆరవై ఏళ్ళ నుంచి జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం పోరాడుతున్న ఐజెయు మహాసభల్లో జర్నలిస్టులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,స్టేట్ కౌన్సిల్ మెంబర్ సామినేని మురారీ,రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు నర్వనేని వెంకట్రావ్,సీనియర్ జర్నలిస్ట్,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నల్లజాల వెంకట్రావ్, జిల్లా నాయకులు మైస పాపారావు, నగర అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్,జనార్ధన చారి,కోశాధికారి ఏలూరి వేణు,ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ ,బుర్రి శ్రీనివాస్ ,వైరా ఆహ్వాన కమిటి అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి రాజారావు, ఎన్ టి వి శ్రీను,ఐ న్యూస్ రవి తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లు కోసం మాట ఇచ్చి నిలుపుకున్నాం మేదరి బ్రదర్స్



**కారేపల్లి, మహా:** ఆపదలో ఉన్నారు అంటే ముందుండే మనస్తత్వం పేదల పక్షాన నిలిచే పోరాడే తత్వం మేదరి కుటుంబానికి అనతినుండే ఉంది మాటిచ్చారంటే కచ్చితంగా నెరవేర్చే మనస్తత్వం మేదరి బ్రదర్స్ కు ఉందని నిరూపించుకున్నారు కారేపల్లి బాధిత కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని మాట ఇచ్చి నిలుపు కున్నామని కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ) అన్నారు. మంగళవారం కారేపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ని చేపట్టారు. కారేపల్లి బీసీ కాలనీకి చెందిన రావుల రాఘవులు మూడేళ్ల కిందట కిడ్నీలు ఫెయిల్ కావటంతో మంచానికే పరిమితమై దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు. ఇద్దరు ఆడపిల్లలు చదువులు కొనసాగించలేక, ఉండటానికి ఇల్లు లేకుండా ఉన్నాడు. కూలి నాలీ చేసుకుంటేనే పూటగడిచే దీనస్థితిలో మెరుగైన వైద్యం చేయించుకోలేక ఆ కుటుంబం వేధనకి గురైంది. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు మేదరి టోనీ నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చి ఆర్థికంగా సాయం అందించారు. ఇదే క్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి హక్కు పత్రాన్ని రాఘవులు భార్య రమాదేవి కి అందజేశారు. ఇచ్చిన మాట నిలుపుకున్న మేదరి టోనీ ని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ తాజుద్దీన్, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ కాన్సల్

**మహా న్యూస్ జూలై 22 కొణిజర్ల:** కొణిజర్ల మండలం లో రైతులకు యూరియా అందుబాటులో వుంది అని. రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని డీఈవో పుల్లయ్య తెలిపారు. మంగళవారం డీఈవో పుల్లయ్య మరియు ఏ ఓ బాలాజీ మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనికి చేసేరు. ఈ సందర్భంగా డీఈవో పుల్లయ్య మాట్లాడుతూ రైతులు ఎవరు ఆదర్య పడవద్దు అని . రైతులు వారికీ కావలిసిన యూరియా మాత్రమే తీసుకొని వెళ్ళాలి అని సూచించారు. యూరియా కొరత వస్తది అని పంట కాలానికి మొత్తం ఒకసారే తీసుకొని వెళ్ళాలి అని కొందరు రైతులు ప్రయత్నం చేస్తున్నారు అని. మనకు కేద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే యూరియా నెల వారి కోటాలో మాత్రమే పంపిస్తారు రైతులు కూడా ఇప్పుడు వున్న అవసరాలకు మాత్రమే తీసుకొని వెళ్తే నే . మిగిలిన రైతులకు అందరికి సరి పోతుంది తెలిపేరు.

# టార్గెట్ ఖమ్మం..!

**ఖమ్మం, మహా:** "పదవులు ఆశగా మారితే పుంజుకోగలవు.. కానీ అవే అసంతృప్తికి దారి తీస్తే పార్టీనే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. కాంగ్రెస్ ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ఎదుర్కొంటున్న ఇదే పరిస్థితి. ముగ్గురు మంత్రులు ఉన్నా.. స్థానిక సంస్థలలో గెలుపు ఖాయం కాదు. ఆ గెలుపు కోసం నియోజకవర్గ స్థాయిలో ఆశావహులకు పదవుల ప్రలోభాలు చూపుతూ ముందుకెళ్తోంది కాంగ్రెస్.. కానీ అదే మంత్రుల అనుచరులకు మోసం అవుతుందన్న మాటలతో పార్టీలోనే టెన్షన్ పుట్టిస్తోంది. పదవుల పంపకం శాంతి తెస్తుందా? లేక తుఫాను తెస్తుందా?" తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత.. కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లాలో ఓ ప్రత్యేక స్థానం ఏర్పడింది. ముగ్గురు మంత్రులు ఉన్న ఏకైక జిల్లా ఇది. ఈ ఆధిక్యం కారణంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖమ్మం మొత్తం ఖాయం గా గెలవాలని ఎత్తుగడలు వేస్తోంది. ఏఐసీసీ నియమించిన పరిశీలకులు ఖమ్మంలో మూడు రోజులపాటు పర్యటించారు. ఈ సందర్భంగా, "పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి పదవులు ఇస్తాం" అంటూ క్లారిటీ ఇచ్చినవారిలో వంశీచంద్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల వారీగా ఇద్దరిని ప్రతిపాదన చేసి నామినేట్ పోస్టులు, పార్టీలో కీలక బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. ఇది వింటే ఆశ కలిగింది కానీ... అదే మాట మరోవైపు, ప్రస్తుతం అసంతృప్తితో ఉన్న నాయకులను "బుజ్జగించే రాగంగా" మారిందని పార్టీలోనే చర్చ జోరందుకుంది. కాంగ్రెస్ తాజా షరతుల ప్రకారం – కనీసం ఐదేళ్లుగా పార్టీలో కొనసాగినవారికే పదవులు. ఇది తుమ్మల, పొంగులేటిలాంటి నేతలకు పెద్ద అడ్డంకిగా మారింది. ఎందుకంటే వీరిద్దరూ బీఆర్ఎస్ నుంచి ఇటీవలే కాంగ్రెస్ లోకి వచ్చినవారు. అయితే వీరికి వేలాది మంది అనుచరులు ఉన్నారు. ఇప్పుడు ఈ నిబంధనల వలన వారందరూ పదవుల బాట దూరమవుతారన్న భయం వ్యక్తమవుతోంది. ఇది వారి నాయకత్వ పునాదులే బలహీనపరచే ప్రమాదం ఉందని పార్టీ వర్గాల్లో మాటలు వినిపిస్తున్నాయి.

### బిఆర్ఎస్ ఢీలా

ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ స్థానికంగా గందరగోళంలో ఉన్న నేపథ్యంలో, కాంగ్రెస్ దీనిని వాడుకుని మొత్తం స్థానాలకూ దండయాత్ర చేసే ప్రయత్నంలో ఉంది. స్థానిక సంస్థల్లో మెజారిటీ రాకపోతే... "మంత్రులు ఉన్నా పట్టింపులేకుండా పోయింది" అనే టాక్ రావడం ఖాయం. ఇది రాష్ట్రవ్యాప్తంగా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున కాంగ్రెస్ ఆ లోపం రాకుండా ముందే ప్లానింగ్ మొదలుపెట్టింది. నాయకుల ఆకాంక్షలు.. అర్హతలు.. లాయల్టీ.. అన్నింటినీ బరువుగా కొలవాలని ఏఐసీసీ యత్నిస్తోంది. కానీ స్థానికంగా పరిస్థితులు వేరుగా ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం శ్రమించినవారు ఒకవైపు.. గెలిచే సామర్థ్యం ఉన్న కొత్త నాయకులు మరోవైపు. ఇప్పుడు ఈ రెండింటికీ మధ్య బాలన్స్ చేయాలంటే 'పదవులు' అనే ఆయుధాన్ని ఎలా ఉపయోగిస్తారన్నదే అసలైన రాజకీయం. ఒకరికి ఇచ్చినా, మరొకరికి ఇవ్వకపోయినా రగడ తథ్యం.

### పదవులపై ఆచితూచి

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో ఘన విజయం సాధించి రాష్ట్రానికి సిగ్నల్ ఇవ్వాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం. కానీ అదే సమయంలో, పదవుల పంపకాలు క్షేత్రస్థాయిలో అసంతృప్తికి దారి తీస్తే, ఆ తర్వాత చక్కదిద్దుకోవడం కష్టమే. అధిష్టానం వేసే ప్రతి ఎత్తుగడ - ఓటర్లతో పాటు కార్యకర్తల మనసులను గెలవాల్సిందే. లేకపోతే అదే క్షేత్రంలో ఇబ్బందులు తప్పవు.